సజావుగా ఈవిఎంల చెకింగ్ : కలెక్టర్

చిత్తూరు అర్బన్ : జిల్లాలో అక్టోబర్ 16 నుంచి ప్రారంభించిన ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా సజావుగా జరుగుచున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని ఈ.వి.యమ్ గోడౌన్ లో జరుగుతున్న ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియను పరిశీలించారు. అక్టోబర్ 16 నుంచి ప్రారంభించిన ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరుగుచున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

నేడు, రేపు.. ప్రజా సమస్యలపై 'భేరి'

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో సభలు

అన్నమయ్య జిల్లా నుంచి చిత్తూరు జిల్లా పలమనేరు శివారుల్లోకి యాత్ర ప్రవేశించనుంది. అక్కడనుంచి ఉదయం 11 గంటలకు బంగారుపాళ్యం, 12 గంటలకు చిత్తూరుల్లో బహిరంగసభలు ఉంటాయి. చిత్తూరు నుంచి తిరుపతి జిల్లా పాకాలలో ప్రవేశించే బస్సు యాత్రకు సిపిఎం తిరుపతి జిల్లా కమిటీ స్వాగతం పలకనుంది. అక్కడనుంచి చంద్రగిరి మీదుగా సాయంత్రం 4 గంటలకు తిరుచానూరులో సభ ఉంటుందని, 5 గంటలకు తిరుపతి పాత మున్సిపల్ కార్యాలయం వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఆదివారం రేణిగుంట, శ్రీకాళహస్తిల్లో సభలు జరగనున్నాయి.

రాష్ట్ర జాతా ప్రధాన నాయకత్వం వీరే...

కేంద్రకమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ నాయకత్వం వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, రాష్ట్ర నాయకులు వి.క్రిష్ణయ్య, ఉమామహేశ్వరరావు, రాంభూపాల్, భాస్కరయ్య, దయా రమాదేవి, శివనాగరాణి ఉంటారు. 5న ఆదివారం ఉదయం 9 గంటలకు రేణిగుంటలో జాతా కొనసాగింపు ఉంటుంది. ఉదయం 11 గంటలకు శ్రీకాళహస్తిలో సభ ఉంటుంది. మధ్యాహ్నం 2 గంటలకు గూడూరు జంక్షన్‌లో బహిరంగసభ ఉంటుందని, అక్కడనుంచి బస్సు యాత్ర నెల్లూరు జిల్లా సర్వేపల్లికి చేరుకుంటుందని వివరించారు.

అధికారం కోసం వైసిపి, టిడిపి, జనసేన, బిజెపిలు ఈ రాష్ట్రంలో కుర్చీల యాత్ర చేపడుతుంటే, సిపిఎం ప్రజా సమస్యలపై 'ప్రజారక్షణ' పేరుతో బస్సు యాత్ర చేపట్టిందని తిరుపతి, చిత్తూరు జిల్లాల సిపిఎం జిల్లా కార్యదర్శులు వందవాసి నాగరాజు, వాడ గంగరాజు పేర్కొన్నారు. అధికారంలో ఉన్న వైసిపి సమస్యలపై ప్రశ్నిస్తే నిర్బంధాలు, దౌర్జన్యాలు, కేసులు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ప్రజా రక్షణ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నేతృత్వంలో మూడు యాత్రలను ప్రారంభించారని, కర్నూలు జిల్లా ఆదోని నుంచి వచ్చే బస్సు యాత్ర అన్నమయ్య జిల్లాలో పర్యటించి శనివారం ఉదయం 9 గంటలకు చిత్తూరు జిల్లా పలమనేరు శివారుల్లో ప్రవేశిస్తుంది. ఈ యాత్రలో ప్రజా సమస్యలు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానంగా చర్చ ఉంటుందని తెలిపారు. ప్రజలు విశేషంగా పాల్గొని ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను బస్సు యాత్రలో వస్తున్న నాయకత్వానికి సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందజేయాలని కోరారు.

(ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో)

అధికార పార్టీ ప్రతిపక్షంలో ఉన్నపుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లాలో ప్రకటించిన హామీలు, అలాగే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలోనూ పెండింగ్‌లో ఉన్న సమస్యలు.

చిత్తూరు జిల్లా ప్రధాన సమస్యలివే..



వాడ గంగరాజు

- పలమనేరు – బెంగుళూరు హైవేలో భారీ టెక్స్‌టైల్ పరిశ్రమలు నిర్మించి పదివేల మందికి ఉపాధి కల్పిస్తాం. జగన్మోహన్‌రెడ్డి పునాదిరాయి కూడా వేయలేదు.
- పట్టు పరిశ్రమను ఆదుకునేందుకు ప్రోత్సాహక రుణంగా 2 లక్షల చొప్పున ఇస్తామని చెప్పారు. ఇప్పటికీ ప్రకటించలేదు.
- కుప్పం వరకూ హంద్రీనీవా కాల్వ పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి.
- జీడీనెల్లూరు, గంగవరం, చిత్తూరులలో పారిశ్రామికవాడలను నిర్మిస్తామని ఎపిఐఐసికి భూములు అప్పగించి నాలుగేళ్లవుతున్నా ఒక్క పరిశ్రమ రాలేదు. భూములు బీడుగానే ఉన్నాయి. గంగవరంలో ఒకట్రెండు మాత్రమే వచ్చాయి.
- చిత్తూరు జిల్లా కేంద్రంగా యూనివర్సిటీ ఏర్పాటు హామీగానే మిగిలిపోయింది.
- జిల్లాకు విభజన జరగడంతో ఇఎస్ఐ ఆస్పత్రి చిత్తూరులో లేదు. వంద పడకల ఆస్పత్రిని నిర్మించాలని కార్మికులు కోరుతున్నారు.
- అధికారంలోకి వస్తానే చిత్తూరు విజయ డెయిరీని పున్ణప్రారంభిస్తామని చెప్పి 99 ఏళ్లు గుజరాత్‌కు చెందిన అమూల్‌కు కట్టబెట్టారు.
- బంగారుపాళ్యం మార్కెట్‌యార్డులో కోల్డ్‌స్టోరేజ ఏర్పాటు చేసి మామిడి, టమోటా రైతులను ఆదుకుంటామని చెప్పారు.
- వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లా మొత్తం కరువు ఛాయలు కనిపిస్తున్నాయి. పశువుల మేత కరువయ్యింది. కేవలం మూడు మండలాలకే కరువు మండలాలుగా ప్రకటించారు. సమగ్ర సర్వే చేసి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి.

తిరుపతి జిల్లా హామీలు

వందవాసి నాగరాజు

- తిరుపతి అభివృద్ధికి టిటిడి నిధులు ఒక్కశాతం ఇస్తామని బోర్డు తీర్మానం చేసింది. బిజెపికి తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది.
- దుగ్గరాజపట్నం పోర్టు అనుమతులు ఇవ్వకుండా పనులు ఆపేయడమే కాకుండా, కేంద్రం నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది.
- మన్నవరాన్ని నిర్వీర్యం చేశారు. ప్రత్యక్షంగా ఆరువేలు, పరోక్షంగా 20వేలకు ఉపాధి నీటి మూటయ్యింది.
- టిటిడి కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఫారెస్టు కార్మికులను తాము అధికారంలోకి వస్తానే రెగ్యులర్ చేస్తామని చెప్పి గాలికొదిలేశారు.
- తిరుపతి విద్య, వైద్యం అభివృద్ధికి, నగరాభివృద్ధికి బిజెపి అడుగడుగునా మోకాలడ్డుతోంది.
- జగనన్న ఇళ్లు 2 లక్షలు ఇస్తామని చెప్పినప్పటికీ ఒక్క కాలనీ నిర్మాణమైనా పూర్తయిన దాఖలా లేదు.
- ఎస్ఎస్ కెనాల్‌ను, తెలుగుగంగ, గాలేరు నగరిని గాలికొదిలేశారు.
- సిఆర్ఎస్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పి వేలాది మందికి ఉద్యోగాలిస్తామని కేంద్రం చెప్పింది. కోచ్ ఫ్యాక్టరీ గుజరాత్‌కు తరలించుకుపోయేందుకు రంగం సిద్ధమయ్యింది.
- తిరుపతి జిల్లాలో వచ్చిన ప్రైవేట్ ఫ్యాక్టరీల్లో స్థానికులకు 70శాతం ఉపాధి కల్పిస్తామన్న ప్రభుత్వ జీవో అమలుకు నోచుకోలేదు.
- మరమగ్గం కార్మికులకు విద్యుత్ డ్యూటీ ఛార్జీలు ఎత్తివేస్తామని సిఎం ప్రకటించినప్పటికీ అమలుకు నోచుకోలేదు.
- గూడూరు, నగరి, వెంకటగిరి ప్రాంతాల్లో విద్యుత్ బిల్లులు కట్టలేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారు.
- గూడూరులో నిమ్మకాయల మార్కెట్ ఉన్నా గిట్టుబాటు ధర లేదు.
- సిలికాన్ ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేసి రైతులపై దౌర్జన్యం చేయడం పరిపాటయ్యింది.ప్రభుత్వమే సిలికాన్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి.
- తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం పేరుకే. ఒక్క విమానమైనా అంతర్జాతీయంగా ఎగిరుంటే ఒట్టు.
- నడికుడి– శ్రీకాళహస్తి రైల్వేలైన్ నత్తనడకన నడుస్తోంది.
- తిరుపతి జిల్లాలో వర్షాభావంతో రైతులు పంటలు పండించుకోకుండా 'క్రాప్ హాలిడే' ప్రకటించారు. సమగ్ర సర్వే చేపట్టి కరువు మండలాలను ప్రకటించాలి.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి -చిత్తూరు

మహిళలు ఆర్థికంగా అభివద్ధి చెందాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ లో పిలుపునిచ్చారు. శుక్రవారం చిత్తూరు జిల్లా డి.ఆర్.డి.ఎ. అద్వర్యంలో యన్.ఐ.సి. సెంటరు నందు జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో వరల్డ్ ఫుడ్ ఆర్గనైజేషన్ " కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి ఎఫ్ఎంఈ కింద ఒక లక్ష మంది మహిళలకు రూ. 380 కోట్లు మహిళా లబ్దిదారుల ఖాతాలకు విడుదల చేశారు. ఈ కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ తరపున 12,450 మంది లబ్దిదారులకు రూ. 49.80 కోట్లు మహిళా లబ్దిదారుల ఖాతాలకు విడుదల చేశారు. చిత్తూరు జిల్లాలో 2022–2023, 2023–2024 సంవత్సరము గాను 1,679 మందికి రూ. 6.71 కోట్లు మహిళా లబ్దిదారుల ఖాతాలకు విడుదల చేయడం జరిగినది. ప్రధానమంత్రి మాట్లాడుతూ ప్రతి మహిళ వారి వారి రంగాలలో ప్రపంచములోనే అగ్రగామిగా ఉండాలని మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రపంచ దేశాలకు మన ఉత్పతులను పెద్ద మొత్తంలో ఎగుమతి చేయాలని అన్నారు. వర్చువల్ విధానంలో డిఆర్‌డిఎ పథక సంచాలకులు తులసి, చిత్తూరు, తిరుపతి డిపిఎంలు టి.మధుసూదన్, పి.నాగేశ్వర్‌రావు, ఆదినారాయణ, ఎపిఎంలు సాంబశివ, జ్యోతి పాల్గొన్నారు. .

ప్రధాని మోదీ కార్యక్రమంలో..

ఉన్నత పాఠశాలలో డిఇఓ తనిఖీ

ప్రజాశక్తి -యదమరి

యాదమరి ఉన్నత పాఠశాలను చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అచీవ్మెంట్ సర్వే 2023–24 పరీక్షలను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల యొక్క విద్యాస్థాయిని పరీక్షించారు. విద్యార్థులను వివిధ ప్రశ్నలు అడిగి వారు చెప్పిన సమాధానాలు పట్ల సంతప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులు అందరూ పాఠ్యాంశాలను శ్రద్ధగా విని నోట్స్ లు రాసి నేర్చుకోవాలని తెలియజేశారు. పాఠశాలలో ఉపయోగిస్తున్న స్మార్ట్ టీవీలను పరిశీలించారు. వాటిని ఉపయోగిస్తున్న తీరును పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించి శుభ్రంగా ఉండడాన్ని గమనించారు. పాఠశాల స్కావెంజర్స్ తో మాట్లాడి వారికి కొన్ని సూచనలు తెలియజేశారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి రాజా, మండల విద్యాశాఖ అధికారులు రుక్మిణి, ప్రసాద్ పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో తనిఖీ చేస్తున్న డిఇఓ విజయేంద్రరావు

ఘనంగా కేఎం రెడ్డి వర్థంతి

చిత్తూరు అర్బన్: గుడిపాల మండలం బొమ్మసముద్రం గ్రామంలో విద్య వ్యవస్థలను ఏర్పాటు చేసిన రవీంద్రనాథ్ ఠాగూర్ శిష్యుడు శాంతినికేతన్ విద్యార్థి అయిన కెఎం రెడ్డి వర్ధంతి మహోత్సవం బొమ్మసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కేఎమ్ రెడ్డి శిష్యురాలు, మాజీ ఉపవిద్యాధికారి చంద్రమ్మ అతిధిగా హాజరై కేయం రెడ్డి విద్య బోధన, విద్యాభివద్ధికి అందించిన సేవలను విశేషంగా కొనియాడారు. స్వయంగా కేఎం రెడ్డి పాఠాలు బోధిస్తూ వేలాది మంది విద్యార్థుల విద్యాభివద్ధి కోసం నిరంతరం కషిచేసిన మహనీయుడని, వారి బాటలో వారి ఆలోచన మేరకు వేలాది మంది విద్యార్థులు వివిధ రంగాల్లో పనిచేస్తూ సమాజాభివద్ధికి పాటుపడుతున్నారని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో సంకల్పం ఏర్పరచుకొని కష్టపడి ప్రణాళిక బద్దంగా చదివితే ఏ స్థాయికి అయిన చేరుకోవచ్చు అని కే యం రెడ్డి స్ఫూర్తితో ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రతి ఒక్క విద్యార్థి కషి చేయాలని కళాశాల ప్రిన్సిపల్ సరస్ చంద్రశేఖర్ అన్నారు. విద్యార్థులకు బహుమతులను కళాశాల అభివద్ధి కమిటీ అధ్యక్షులు మధు రెడ్డి ఇచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో సత్య సేవా సమితి చిత్తూరు వారిచే భజన కార్యక్రమం, అలాగే మానవీయ విలువలతో కూడిన విద్య అనే అంశంపై మాజీ మండల విద్యాధికారి శంకర్ , అధ్యక్షులు మధు, ప్రసంగించారు.

10న ఉచితంగా కృత్రిమ చేతులు పంపిణీ

చిత్తూరు అర్బన్ : ఎల్లెన్ మెడోస్ టపోస్థటిక్ హ్యాండ్ ఫౌండేషన్ వారి సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి వారిచే దివ్యాంగులకు కత్రిమ చేతుల కొరకు 10న గుంటూరు జిల్లాలోని మంగళగిరిలో క్యాంపు నిర్వహించి కత్రిమ చేతులు ఉచితంగా పంపిణి చేయనున్నారు. ఈ కత్రిమ చేతులు అధునాతనమైన, తేలికైన, సులభముగా ధరించగలిగి మీ పనులు చేసుకొనుటకు అనుకూలముగా ఉండును. మో చేయి కింద కనీసం 4 అంగుళముల చేయికల దివ్యాంగులు ఈ కత్రిమ చేతులు పొందుటకు అర్హులు. అంతేగాక రూ.36వేల విలువ చేసే ఈ కత్రిమ చేతులు పూర్తిగా ఉచితముగా పంపిణి చేయబడును. ఆసక్తి గల దివ్యాంగులు ముందస్తుగా ఈ ఫోన్ నంబరు ద్వారా 7207403150 సంప్రదించి మీ వివరాలను నమోదు చేసుకొనవలసినదిగా సహాయ సంచాలకులు, శ్రీనివాస్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

పరిశుభ్రతతోనే అంటు వ్యాధులు దూరం

యదమరి : పరిసరాల పరిశుభ్రత తోనే అంటువ్యాధులు దూరం అని సిహెచ్ఓ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం ఫ్రైడే– డ్రై డే కార్యక్రమాన్ని ఆయన యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాపిశెట్టి కండ్రిగ గ్రామంలో తనిఖీ చేశారు. గ్రామంలోని మురుగు కాలువలు చెత్తాచెదారంతో నిండి ఉండడాన్ని చూసి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ప్రాణాంతకమైన జ్వరాలు అంటు వ్యాధుల బారి నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోగలుగుతారన్నారు. నిర్లక్ష్యం వహిస్తే దోమలు వ్యాప్తి చెంది ప్రాణాంతకమైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి జ్వరాల బారిన పడతారన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సురేంద్ర నాథరెడ్డి, ఎం ఎల్ హెచ్ పి దుర్గా ప్రసన్న, మహిళా ఆరోగ్య కార్యకర్త గజలక్ష్మి, ఆశా కార్యకర్తలు సునీత, నీలావతి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు 'ఐఓసీఎల్' బహుమతులు

ప్రజాశక్తి - యదమరి

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కాశిరాళ్ల ఉన్నత పాఠశాల విద్యార్థులకు, విజిలెన్స్ ఆఫీసర్ ఈశ్వర్ రెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నందు విజిలెన్స్ అవేర్నెస్ వారోత్సవాల్లో భాగంగా ముఖ్యఅతిథిగా రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ కే ఈశ్వర్ రెడ్డి సమావేశానికి హాజరయ్యారు. యాదమరి నందు ఏర్పాటుచేసిన ఐఓసీఎల్ ఇండియాలోని మొట్టమొదటి స్మార్ట్ టెర్మినల్ కావున అందులో చేపడుతున్న భద్రత ప్రమాణాల దష్ట్యా ఐఓసీఎల్ లోని ముఖ్య అధికారులతో సమావేశం నిర్వహించారు. విధిగా భద్రత ప్రమాణాలు, పాటించాలని అధికారులకు సూచించారు. అనంతరం కాశిరాల కే గొల్లపల్లి ఉన్నత పాఠశాలలో భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన , చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులందరికీ ఐ ఓ సి ఎల్ సమావేశం హాల్ నందు బహుమతులు, ప్రశంసా పత్రాలు ఐఓసీఎల్ సిటీ యం సర్ ఆర్థర్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఈశ్వర్ రెడ్డి, సిటియం సర్ ఆర్థర్, ఐఓసీఎల్ కార్యనిర్వహణ అధికారి ఆంజనేయులు, సేఫ్టీ మేనేజర్ అఖిలేష్, ఉపాధ్యాయులు మదన్మోహన్, నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, ఐఓసీఎల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

మామండూరు 'జగనన్న స్మార్ట్ టౌన్ షిప్'లో ఈ- ఆన్ లైన్ డ్రా ద్వారా ప్లాట్లు కేటాయింపు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి జిల్లా చంద్రగిరి – బెంగుళూరు ఆరు లైన్ల జాతీయ రహదారికి సమీపంలో రూపుదిద్దుకున్న "జగనన్న టౌన్ షిప్"(ఎమ్ఐజి లే ఔట్)లో ప్లాట్ల కేటాయింపు ప్రక్రియ సాగింది. శుక్రవారం తుడా కార్యాలయం వేదికగా వీసీ హరికష్ణ, ఇతర విభాగాధిపతుల సమక్షంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి సంస్థ ఇ– ఆన్ లైన్ డ్రా నిర్వహించారు. మొత్తం 90 ప్లాట్లకు 266 మంది దరఖాస్తు చేసుకున్నారని వీసీ పేర్కొన్నారు. ఇందులో ప్రభుత్వ ఉద్యోగులకు 9 ప్లాట్లు, పెన్షనర్లకు 5 ప్లాట్లు కేటాయింపు జరిగిందన్నారు. అలాగే జనరల్ కేటగిరీలో 76 మందికి కేటాయించినట్లు వెల్లడించారు. ఈ సమాచారం ఆయా లబ్ధిదారులకు చరవాణికి సమాచారం వస్తుందని తెలిపారు. ఇ– ఆన్ లైన్ డ్రా ద్వారా ఎంపిక కాబడ్డ లబ్ధిదారులు 30 రోజుల్లో ప్లాట్ కు చెల్లించాల్సిన మొత్తం ధర చెల్లించినట్లైతే నిబంధనల మేరకు 5 శాతం రాయితీ ఉంటుందన్నారు. ప్లాట్ ఎంపిక కాని వారికి దరఖాస్తు కు చెల్లించిన 10 శాతం మొత్తం నెల రోజుల్లో వారివారి అకౌంట్ లకు జమ కాబడుతుందని తెలిపారు. ఇతర వివరాలకు తుడా కార్యాలయంలో నేరుగా సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో తుడా ప్రణాళిక విభాగం అధికారి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

నిర్మిస్తున్న గృహాలు డిసెంబర్‌కల్లా పూర్తవ్వాలి

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

నగరపాలక సంస్థ పరిధిలో జగనన్న హౌసింగ్ కాలనీల్లో నిర్మాణంలో ఉన్న గహాలను డిసెంబర్ నెలాఖరుకు పూర్తి చేయించాలని కమిషనర్ డా. జె అరుణ సంబంధింత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కమిషనర్ నగరపాలక సంస్థ పరిధిలోని అనుప్పల్లి లేఅవుట్ సందర్శించారు. లేఔట్ లో ఖాళీ ఇంటి స్థలాలను పరిశీలించారు. ఇంటి స్థలాలు పొందిన వారంతా ఇల్లు నిర్మాణాలు ప్రారంభించేలా సంబంధిత లబ్ధిదారులను కలిసి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం హౌసింగ్ అధికారులు, నోడల్ అధికారులు, వార్డు అమినిటీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. అన్ని లేఅవుట్ల పరిధిలో ప్రస్తుతం బీఎల్, ఆర్ఎల్, ఆర్సీ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను డిసెంబర్ నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. అధికారుల వారీగా రోజువారి, వారాంతపు లక్ష్యాలను నిర్దేశించుకుని ఆమేరకు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీధర్, నోడల్ అధికారి నరసింహ, వార్డు అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

స్థానిక దుర్గమ్మ ఆలయం వద్దనున్న వనాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని కమిషనర్ డా. జె అరుణ ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కమిషనర్ గిరింపేట దుర్గమ్మ ఆలయం వద్దనున్న వనాన్ని పరిశీలించారు. వనంలో పిచ్చి మొక్కలను సత్వరం తొలగించాలని, సుందరంగా తీర్చిదిద్దే పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా లోకేష్, సెంటర్ ఇన్స్పెక్టర్ లోకనాథం పాల్గొన్నారు.

చెకుముకి పరీక్షను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి

విద్యార్థుల్లో సైన్సు, సజనాత్మకత, జనరల్ అవేర్‌నెస్ సంబంధించి 8, 9, 10 తరగతులకు చెందినవారికి విద్యాశాఖ సహకరంతో జరిగే చెకుముకి పరీక్షను విజయవంతం చేయాలని శుక్రవారం మండల ఎంఈఓలు సాయిలీల, సుబ్రమణ్యం పిలుపునిచ్చారు. ఈ పోటీలు పాఠశాల స్థాయిలో ఈ నెల 10వ తేదీ, మండల స్థాయి ఈ నెల 30 వతేది న జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో కొనసాగుతోంది. 8,9,10 వ తరగతి విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు కషి చేయాలని వారు కోరారు. ఈ నేపథ్యంలో చెకుముకి పరీక్షల గోడ పత్రికను, కరపత్రాలను కమ్మనపల్లి ఆదర్శ పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గిరిధర మూర్తి, మండల అధ్యక్షులు శశికుమార్, సి.ఆర్.పి.షా బుద్ధిన్ పాల్గొన్నారు.

కుప్పం ఐసిడిఎస్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కుప్పం

కుప్పం అంగన్‌వాడి ప్రాజెక్టులో నిరంతరం అంగన్వాడీలను వేధిస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం కుప్పం ప్రాజెక్టు కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఎ పి. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఎస్.వాణిశ్రీ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ కుప్పం ప్రాజెక్టు అధికారి తమ సమస్యలను పరిష్కరించకుండా వర్కర్స్ పై కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని, ఇప్పటికే ప్రతినెలా వేతనాల కోత విధిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కలెక్టర్‌కి సమస్యలపై రాతపూర్వకంగా వినతిపత్రం ఇచ్చినప్పటికీ ఐసీడీఎస్ ఉన్నతాధికారులతో సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పినా అది జరగలేదు. దీంతో ఇంకా రెచ్చిపోయిన ప్రాజెక్టు అధికారి రాష్ట్రవ్యాప్తంగా తమ సమస్యలు పరిష్కారం కోసం గత నెల 25న చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంలో కుప్పం నుంచి అందరూ బయలుదేరి వెళ్ళగా మధ్యలో పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. ఈ అరెస్టులకు నిరసనగా 25న కుప్పంలో రాస్తారోకో నిర్వహించి కుప్పంలో ఉన్న ఎమ్మెల్సీ శ్రీకాంత్ కు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లగా ఇదే అదునుగా చూపి పార్టీ మీటింగ్ కు అంగన్వాడీలు వెళ్లారని షోకాజ్ నోటీసులు ఇచ్చారు. షోకాజ్ నోటీసులకు సమాధానం ఇచ్చినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే 50 మందికి వేతనాల కోత విధిస్తూ, ఇద్దరు నాయకులని విధుల నుంచి తొలగిస్తున్నట్లు నోటీసులు పంపారు. దీనిని వారు తీవ్రంగా ఖండించారు. కుప్పంలో అధికార పార్టీ నాయకులు ఏది చెప్తే అది ఆ అధికారి వింటూ వేధింపులు గురిచేయడం దుర్మార్గమన్నారు. ఈ వేధింపులు మానుకోవాలని పదే పదే ఉన్నతాధికారులకు చెబుతున్నప్పటికీ ఎందుకు ఆ అధికారిపై చర్యలు తీసుకోవడం లేదో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనాకలెక్టర్ జోక్యం చేసుకొని తప్పుడు పద్ధతిలో వేధింపులకు గురిచేస్తున్న కుప్పం ప్రాజెక్టు అధికారపై చర్యలు తీసుకోకపోతే జిల్లా, రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా తీసుకెళ్తామని హెచ్చరించారు. కుప్పంకు శుక్రవారం విచ్చేసిన జిల్లా పీడీ పరిష్కరించే దిశగా మాట్లాడకుండా రెచ్చగొట్టే పద్ధతిలో మాట్లాడటం దారుణమని నాయకులు మండిపడ్డారు. తప్పుచేసిన సిడిపిఓపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా , వర్కర్లను బెదిరించడం ఏంటని ప్రశ్నించారు. ఈ ధర్నాలో నాయకులు లలిత, శ్యామల, పద్మ, లీల, కస్తూరి, శారద, ప్రమీల, కవిత పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ధర్నాలో వాణిశ్రీ

కుప్పం నిరసనలో వాణిశ్రీ, వాడ గంగరాజు

అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- రీజినల్ విజిలెన్స్ అధికారి ఈశ్వర్‌రెడ్డి

చిత్తూరు: కార్యక్రమంలో మాట్లాడుతున్న ఈశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి-చిత్తూరు: అవినీతి రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలని రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఈశ్వర్‌రెడ్డి అన్నారు. అవినీతి వ్యతిరేక అవగాహన వారోత్సవాలలో భాగంగా శుక్రవారం యాదమరి ఐవోసిఎల్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన ఈశ్వరరెడ్డి మాట్లాడారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదిగి అవినీతి లేని సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని సూచించారు. చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఐఓసీఎల్ అధికారులు అమితాబ్ సర్దార్, ఆంజనేయులు, పూజిత, యాదమరి ఎస్సై సుమన్, కె.గొల్లపల్లి ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: ప్రతిజ్ఞ చేయిస్తున్న అధ్యాపకులు

ప్రజాశక్తి-కార్వేటినగరం: విద్యార్థులు అవినీతి రహిత సమాజానికి కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయులురెడ్డి తెలిపారు. కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవినీతి నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు అవినీతి నిర్మూలన, జవాబుదారీతనం, చిత్తశుద్ధి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి పనికి లంచం ఇవ్వడం, తీసుకోవడం అలవాటుగా మారుతోందని, దీన్ని మార్చాలంటే విద్యార్థులతో సాధ్యమని తెలిపారు. అవినీతి రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సినవసరం ఎంతైన ఉందని చెప్పారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి విద్యార్థులు, కళాశాల సిబ్బంది చేత అవినీతి నిర్మూలిద్దాం-సమాజ సమగ్రతకు కృషి చేద్దాం అంటూ సమగ్రత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రియుడి చేతిలో ప్రేయసి తండ్రి హతం

- గొంతు కోసి చెరువులో పాతిపెట్టిన వైనం
- వారం తరువాత వెలుగులోకి..

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: గారాబంగా పెంచిన తన కుమార్తెను ప్రేమికునికి ఇచ్చి వివాహం చేసేందుకు తండ్రి నిరాకరించాడు. కారణంగా ప్రేయసి తండ్రిని ప్రియుడు కిరాతకంగా హతమార్చిన సంఘటన శుక్రవారం బైరెడ్డిపల్లిలో వెలుగుచూసింది. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని నాసుకుప్పం గ్రామానికి చెందిన ఉజినప్ప గౌడ్(38) వారం రోజుల నుంచి కనిపించలేదు. అతని కుటుంబీకులు ఆందోళనతో బంధువులు, తెలిసిన వాళ్లను విచారించారు. ఆచూకి దొరకక పోవడంతో వారం రోజులు ముందు ఉజినప్ప సోదరుడు సోమశేఖర్ గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు ధర్యాప్తు ముమ్మరం చేశారు. ఉజినప్ప కుమార్తె ప్రేమ విషయంగా తగవులు జరుగుతున్నాయని, ప్రియుడు గణేష్ ఏమైనా చేసుంటాడని స్థానికంగా దుమారం రేగుతుంది. ఆ విషయాన్ని ఆరాదీసిన పోలీసులు గణేష్‌ని అదుపులోకి తీసుకొని విచారించారు. ఉజినప్పను హతమార్చి లక్కినపల్లి పెద్దచెరువులో ఇసుకదిబ్బలో పాతిపెట్టినట్లు ఒప్పుకున్నాడు. శుక్రవారం గణేష్ చెప్పిన ఆనవాళ్ల ఆధారంగా చెరువులో పాతిపెట్టినచోట ఉజినప్ప మృతదేహాన్ని పోలీసులు వెలికితీయించారు. తహశీల్దార్ కుమారస్వామి సమక్షంలో మృతదేహానికి వైద్యులు పోస్టుమార్టం చేశారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మిస్సింగ్ కేసును హత్య కేసుగా ఆల్టర్ చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కృష్ణమోహన్ తెలిపారు. హత్య సంఘటనలో ఇంకా ఎవరైనా ఉన్నారనే కోనంలో విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. ధర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని సీఐ స్పష్టం చేశారు. కేసు ధర్యాప్తులో ఎస్ఐ మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

మృతదేహాన్ని వెలికి తీయిస్తున్న పోలీసులు, ఇన్‌సెట్‌లో ఉజినప్ప మృతదేహం

కళాశాల భవనానికి స్థల పరిశీలన

స్థల పరిశీలన చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణానికి అధికారులు స్థల పరిశీలన చేశారు. కళాశాల పక్కా భవనానికి నిధులు మంజూరైన నేపథ్యంలో అధికారులు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. విద్యాశాఖ ఈఈ శివప్రసాద్, డీఈ జయకుమార్‌ల బృందం స్థానిక కొమరగుంట వద్ద ఉన్న స్థలాన్ని పరిశీలించారు. డిప్యూటి సిఎం నారాయణస్వామి ఆదేశాలతో భవన నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా కళాశాలకు కేటాయించిన స్థలం అనువైనదేనని స్పష్టం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అన్నపూర్ణశారద, కమిటీసభ్యులు పేట ఢిల్లీ ప్రసాద్‌రెడ్డి, బండి సభాపతిరెడ్డి, వైసిపి నాయకులు ధనంజయులు రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ మెరుగైన వైద్యం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని తహశీల్దార్ అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని నలగంపల్లి సచివాలయ పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ లోహిత్ చంగల్‌రాయలు, పంచాయతీ కార్యదర్శి ఎల్లప్ప, నాయకులు ప్రభునాయుడు శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ

పాఠశాలకు సౌండ్ సిస్టంను అందజేస్తున్న దాత

ప్రజాశక్తి-కార్వేటినగరం: మండలంలోని కత్తెరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు స్వచ్ఛంద సంస్థ సౌండ్ సిస్టంను వితరణ చేశారు. కోటకు చెందిన ఎండిహెచ్ ఎడ్యుకేషన్ చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ రూ.35వేలు విలువ చేసే సౌండ్ సిస్టంను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం హేమారెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వితరణ చేయడం అభినందనీయం అన్నారు. సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పవన్ కళ్యాణ్‌మాట్లాడుతూ పేద విద్యార్థులకు మంచి విద్యను అందించాలన్నదే ముఖ్య ఉద్ధేశమన్నారు. కార్యక్రమంలో సంస్థ అడ్వైజర్ డాక్టర్ శేఖర్, ఉపాధ్యాయులు వాసుదేవరెడ్డి, విశ్వనాథనారాయణ, సుదర్శనరాజు, సుజల తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీసీఈలో ఆర్చరీ పోటీల ఎంపికలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి-కరకంబాడి మార్గంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో జేఎన్టీయూ పరిధిలోని అంతర్ కళాశాలల ఆర్చరీ పోటీ ఎంపికలను శుక్రవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి జేఎన్టీయూ స్పోర్ట్స్ సెక్రటరీ జాజిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి, చిత్తూరు జిల్లా ఆర్చరీ కోచ్ ధనుంజయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంతర్ కళాశాలల విద్యార్థులు కొందరు ఉత్తమ ప్రతిభ కనబరిచి అర్హత సాధించారన్నారు. విద్యార్థులు ఇటువంటి అంతర్ కళాశాలల పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జీవిత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షింస్తున్నామని ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు చెన్నయ్య, పార్వతి, విజయలక్ష్మి, మోహన్ బాబు తదతరులు పాల్గొన్నారు.



చిత్ర పటాలు, గడియారాన్ని అందజేస్తున్న ఆటోకార్మికులు

సచివాలయానికి అంబేద్కర్ చిత్రపటాల అందజేత

ప్రజాశక్తి-సోమల: సదుం మండలంలోని నడిగడ్డ సచివాలయానికి ఆటో కార్మికులు గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలు, గోడగడియారాలు అందజేశారు. ప్రభుత్వం ఆటోవాలకు అందజేసిన రూ.10 వేల ఆర్థిక సాయం జమచేసిన సందర్భంగా శుక్రవారం సచివాలయానికి చిత్రపటాలు, గడియారాలు అందజేశారు. అనంతరం సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పాలాభిషేకం చేశారు.

బోయకొండలో అన్నదాన కార్యక్రమం ప్రారంభం

ప్రజాశక్తి-చౌడేపల్లి: బోయకొండలో ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ నాగరాజురెడ్డి తెలిపారు. శుక్రవారం పుష్కరిణి సమీపంలో అన్నదాన కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఆలయ కమిటి సమావేశంలో చర్చించి ప్రతి శుక్రవారం, ప్రతి పౌర్ణమి రోజున అన్నదానం నిర్వహించాలని నిర్ణయించి నట్లు తెలిపారు. ఆ మేరకు భక్తులకు అన్నదానం చేపడతామని స్ప ష్టం చేశారు. కార్యక్రమంలో ఈవో చంద్రమౌళి, ఆలయ ధర్మకర్తలు రాజేష్, బుడ్డమ్మ, రజిని, భారతి, రెడ్డమ్మ, హైమావతి, భాస్కర్‌రెడ్డి, రామ్‌దాస్, పవన్‌రాయల్, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం జ్ఞానాన్ని పెంచుతుంది

ప్రజాశక్తి-పుంగనూరు: విద్యార్థులు ప్రతి రోజు వార్త పత్రికలు, పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞానాన్ని పెంచుకోవచ్చునని సి.ఆర్.సి హెచ్ఎం మహేష్‌నారాయణ అన్నారు. మండలంలోని గూడూరు పల్లి ప్రాథమిక పాఠశాలకు ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ "పుస్తక మిత్ర" ద్వారా స్కూల్ లైబ్రరీకి విలువైన పుస్తకాలను శుక్రవారం ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమానికి సిఆర్‌సి హెచ్ఎం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పుస్తక పఠనంతో విద్యార్థుల్లో మంచి ఆలోచనలు అలవా ట్లు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది అన్నారు. మెదడు చురుకుగా పనిచేస్తుందని అధ్యయనాకర్తలు వెల్లడించినట్లు తెలిపారు. ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ పుస్తక మిత్ర ద్వారా రూ.20,200 విలువ చేసే పుస్తకాలను ఈ పాఠశాల అందించడం చాలా సంతోషమన్నారు. కార్యక్రమంలో ప్రైమరీ పాఠశాల హెచ్ఎం గుర్రప్ప, ఉపాధ్యాయులు సుశీల, అనిత, నిర్మల, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు

ప్రజా సమస్యలపై స్పందించేవారే జర్నలిస్ట్

ప్రజాశక్తి-పలమనేరు: ప్రజా సమస్యలపై స్పందించి, వార్తల రూపంలో అందించి, సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నించే వారే నిజమైన జర్నలిస్ట్ అని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మునిరత్నం అన్నారు. పలమనేరులోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. జర్నలిజం అనేది, అక్రిడేషన్‌కి పరిమితం కాకూడదన్నారు. స్వార్థం, వివక్ష లేకుండా సమైక్య భావంతో మెలగాలని సూచించారు. అన్ని పత్రికలతో పాటు సోషల్ మీడియా కూడా ప్రధానమైనదేనన్నారు. జర్నలిజం అంటే జనానికి అండగా నిలబడే ఓ బలమైన ఆయుధంగానే ఉండాలన్నారు. ప్రధాన కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో సోషల్ మీడియా అతి బలమైనది కాబోతోందన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు జర్నలిస్టులు ఐక్యం కావాల్సి ఉందని మానవ హక్కుల సంఘం నాయకులు మునిరత్నం, రాజా పేర్కొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మునిరత్నం

వైరల్ ఫీవర్ పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: వైరల్ ఫీవర్ పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జగనన్న ఆరోగ్య సురక్ష చిత్తూరు నోడల్ అధికారి డాక్టర్ రవిరాజు హెచ్చరించారు. స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పల్లవికి పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ జ్వరం వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య సేవలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించినట్లు ఆయన స్పష్టం చేశారు.

రికార్డులు పరిశీలిస్తున్న డాక్టర్ రవిరాజు

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: స్థానిక సుందరరాజపురంకి చెందిన విజయం సిబిఎస్ఈ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి తేజేష్ రాష్ట్ర స్థాయి పుట్‌బాల్ పోటీలకు ఎంపికైయ్యారు. ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు వైజాగ్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటాడని ఆ పాఠశాల ప్రిన్సిపల్ కౌసల్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విజయం విద్యాసంస్థల చైర్మన్ తేజోమూర్తి, విజయ విద్యా సంస్థల అకాడమిక్ డైరెక్టర్ రాష్ట్రస్థాయి పుట్బాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థి తేజేష్‌ని అభినందించారు.

పోలీస్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: అనారోగ్యంతో మృతి చెందిన పోలీస్ కుటుంబానికి జిల్లా అడిషనల్ ఎస్పి సుధాకర్ ఆర్థిక సాయాన్ని అందజేశారు. చిత్తూరు ఏఆర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ ఎస్ఐ కమలనాథ్‌రెడ్డి గత నెల 11వ తేదీన అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో విడో ఫండ్ నుంచి రూ.50వేలు, ఫ్లాగ్ ఫండ్ నుంచి రూ.25వేలను బాధిత కుటుంబానికి అడిషనల్ ఎస్పి చెక్కును అందజేశారు.

పోతుగుంట ఇంటికి మాజీ ప్రధాని కోడలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : జెడిఎస్ అధినేత, మాజీ ప్రధాని దేవాగౌడ కోడలు డాక్టర్.సౌమ్య దేవాగౌడ శుక్రవారం టిడిపి సీనియర్ నేత, మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పోతుగుంట గురవయ్య నాయుడు కుమారుడు డాక్టర్.పోతుగుంట రాజేష్ నాయుడును వారి స్వగృహం లో మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు దంపతులు సౌమ్య దేవాగౌడ్ కు ము క్కంటి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలు, కలంకారీ వస్త్రాలు బహుకరించారు. ప్రముఖ డాక్టర్ గా, వ్యా పారవేత్తగా బెంగళూరులో సిరపడ్డ రాజేష్ నాయుడు రాజకీయంగా కూడా ఎదగాలని మాజీ ప్రధాని కోడలు సౌమ్య ఆకాంక్షించారు. డాక్టర్.రాజేష్ సతీమణి చైతన్య ఆదికేశవులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉపకార వేతనాలపై తనిఖీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో షెడ్యూలు కులాల విద్యార్థులకు ఇచ్చిన ఉపకార వేతనాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రం ప్రభుత్వం సామాజిక న్యాయం, సాధికార మంత్రిత్వ శాఖకు చెందిన ప్రియంక తోమర్, సౌరబ్ రంజన్, సత్యవేడు సాంఘి సంక్షేమశాఖ సహాయ సాంఘిక సంక్షేమ అధికారి శ్రీకృష్ణ పాల్గొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న షెడ్యూలు కులాల విద్యార్థుల ఉపకార వేతనాలు, లబ్ధిదారులకు అందిస్తున్న తీరు, నిధుల నిర్వహణ, ఉపకార వేతనాల విషయంలో పారదర్శకత, నిబద్ధత తదితర విషయాలను పరిశీలించి కళాశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అర్హత గల ప్రతి విద్యార్థికీ స్కాలర్‌షిప్‌ను అందించేందుకు ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి శ్రీనివాసులురెడ్డి సుజన, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కల మనుగడతోనే మానసిక, శారీరక ఆరోగ్యం

ప్రజాశక్తి - క్యాంపస్ :

మొక్కల మనుగడతోనే మానసిక, శారీరక ఆరోగ్యం సాధ్యమవుతుందని ప్రాజెక్టు ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ ప్రొఫెసర్ సుజాత పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి, జాతీయ ఔషధ మొక్కల బోర్డ్ మంజూరు చేసిన 'ఎస్టాబ్లిష్మెంట్ ఆఫ్ మెడిసినల్ గార్డెన్ ఇన్ శ్రీ పద్మావతి మహిళా విశ్వేద్యాలయం' ప్రాజెక్టులో భాగంగా ఆయుర్వేద ఫర్ ఒన్ హెల్త్ అనే నినాదంతో అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా బక్కిరెడ్డి కాలనీ, తిరుపతి రూరల్ లో ఏర్పాటు చేసిన అవగాహనలో ప్రాజెక్టు ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ ప్రొఫెసర్ సుజాత మాట్లాడుతూ మానవ జీవితాన్ని, ఆరోగ్యాన్ని నిలబెట్టడంలో మొక్కలు కీలకపాత్ర పోషిస్తా యన్నారు.

పకడ్బందీగా స్పెషల్ సమ్మరీ రివిజన్

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఓటరు జాబితా సవరణలో స్పెషల్ సమ్మరీ రివిజన్ పకడ్బందీగా నిర్వహించాలని నగర కమిషనర్ డాక్టర్ అరుణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జెడ్పి సమావేశ మందిరంలో బిఎల్‌వోల సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా పక్కగా నిర్వహించాలని సూచించారు. ఇటీవల ప్రకటించిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఇదే సమయంలో నవంబర్ 4, 5, డిసెంబర్ 2, 3వ తేదీల్లో ప్రత్యేక ఓటర్ల నమోదు, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని, బిఎల్వోలు కచ్చితంగా వారి పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉండి ఓటర్ల నుంచి కొత్త ఓటర్ల నమోదు, సవరణల కోసం దరఖాస్తులు స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో చిత్తూరు ఆర్డివో చిన్నయ్య, ఏఎస్వో సౌందర్ రాజన్, ఏఈఆర్వోలు, సూపర్వైజర్ ఆఫీసర్లు, బిఎల్వోలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద నేడు, రేపు క్యాంపులు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని అందరు బిఎల్‌వోలు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల వద్ద శనివారం, ఆదివారం క్యాంపులు నిర్వహించాలని తహశీల్దార్ శ్యాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఓటర్ల సవరణ, నమోదు పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

4,5 తేదీలల్లో క్యాంపులు

ప్రజాశక్తి-యాదమరి: మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ హనుమంతు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో బిఎల్‌వో నిర్వహిస్తారన్నారు.

ఎన్నికల సమరానికి సిద్ధంకండి

- టిడిపి శ్రేణులతో ఎంఎల్‌సి కంచెర్ల శ్రీకాంత్

ప్రజాశక్తి-శాంతిపురం, రామకుప్పం: రానున్న ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థా నిక బాలాజి కళ్యాణ మండపంలో శుక్రవారం ఆయన బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ బాట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా రామకుప్పం మండలంలో నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వ్యూహాత్మంగా వ్యవహరించాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. మిని మ్యానిఫెస్టోను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి దొంగ ఓట్లను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్ విశ్వనాథ్, నాయకులు మునిరత్నం, మునస్వామి, ఆనంద్‌రెడ్డి, నరసింహులు, ఆంజనేయరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, చిన్ని కృష్ణ, ఉదయ్‌కుమార్, విజయరామిరెడ్డి, జయరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం, కార్వేటినగరం: మండలంలోని సెట్టిగుంట యానాధికాలనీలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చెంగల్‌రాయులు యాదవ్, రాజేంద్రరెడ్డి, నాగేశ్వరరాజు, రవియాదవ్, రమేష్, దాము, శేషాద్రి, డేనియల్, త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గుడుపల్లి: మండలంలో టిడిపి నాయకులు బాబు షూరిటీ భవిష్యత్‌కి గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపిని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు సుబ్రమణి, గుడుపల్లి పంచాయతీ అధ్యక్షులు మంజునాథ్, బూత్ ఇంచార్జ్ శీనప్ప, ముస్లిం నాయకులు షంషీర్, గజేంద్ర పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్

గంగాధరనెల్లూరు: టిడిపి విజయానికి ప్రతి కార్యకర్త కష్టపడాలని ఆ పార్టీ చిత్తూరు పార్లమెంటరీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవసుందరం అన్నారు. శుక్రవారం గంగాధరనెల్లూరులో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కరపత్రాలను పంచుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని ఇంటింటా అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ కష్టాల్లో టిడిపి అధినేత చంద్రబాబుకు అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు అభినందనలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్ విజయం కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జ్యోతిరెడ్డి, నేతలు జయప్రకాష్, గోపి పాల్గొన్నారు.

గ్రామ స్థాయి బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలి: ఎమ్మెల్యే

నియోజకవర్గ వైసిపి కంట్రోలు రూంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ప్రజాశక్తి - పిచ్చాటూరు : గ్రామ, మండల ప్రాంతాల్లో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో నూతన బూత్ కన్వీనర్లను ఏర్పాటు చేసి ఎన్నికల్లో ముందుకు సాగాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచించారు. పిచ్చాటూరు వైసిపి కార్యాలయంలో అధినేత ఆదేశాలు మేరకు వైసిపి నియోజకవర్గ కంట్రోల్ రూమ్‌ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఓటర్ల సవరణ సమర్థవంతంగా నిర్వహించే క్రమంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిన ప్రతి మండలంలో పార్టీపై విధేయత కలిగిన కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న వారిని సభ్యులుగా నియమించి ప్రతి పోలింగ్ బూత్ కు ఒకరు, ఇద్దరు కన్వీనర్లుగా 10 మంది బూత్ సభ్యులుగా పార్టీ పట్ల నిబద్ధత కలిగిన వారిని నియమించుకొని మండల వారీగా లేదా క్లస్టర్‌గా నూతన బూత్ కన్వీనర్లు కమిటీ సభ్యలకు శిక్షణ తరగతులు 10 తేదీ లోపు పూర్తి చేయాలని సూచించారు. నూతన బూత్ కమిటీ లను నియోజకవర్గ ప్రతినిధి కేంద్ర కంట్రోల్ కమిటీ ప్రతినిధి నిరంతరం ఎన్నికల ముగిసే వరకు పర్యవేక్షి స్తార న్నారు. సార్వత్రిక ఎన్నిక ల ముందు ఎన్నికల అధికారులు చేపట్టే ఓట ర్ల మార్పులు, చేర్పులు, తొలగింపులపై పార్టీ కేంద్ర కంట్రోలు సభ్యులు, నియోజకవర్గ కంట్రోల్ సభ్యులు నిరంతరం పర్యవేక్షిస్తూ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కె వెంకట చలపతిరాజు , వైసిపి రాష్ట్ర కార్యదర్శి కెవిభాస్కర్ నాయుడు, ఉపాధ్య క్షులు రమేష్ రాజు, సుబ్రహ్మణ్యం రెడ్డి, గవర్ల కృష్ణయ్య, సుశీల్ కుమార్, సుదర్శన్ రెడ్డి , అపరాంజీ రాజు, బాలాజీ రెడ్డి, తోపయ్య, కిరణ్ కుమార్ నాయుడు, చెంగలరాయల్ రెడ్డి, ఎంపిటిసి శోభన్ బాబు, బాబు రెడ్డి, పాల పద్మనాభం , రమేష్, మోహన్, లాలిబాబు యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, నందగోపాల్, సత్యవేడు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

తెలుగు భాష, సంస్కృతిని విశ్వవ్యాప్తం చేయాలి

ప్రజాశక్తి - క్యాంపస్ : తెలుగు భాషా, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, కళారూపాలు, సంగీతం, నాట్యం, గానం, వాగ్గేయ, కథాకళి సంపదలు ప్రపంచ వ్యాప్తంగా విశ్వవ్యాప్తం చేయాలని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి భారతి పిలుపు నిచ్చారు. తెలుగు వ్యక్తి చిగురుమళ్ళ శ్రీనివాస్ 'వందే విశ్వమాతరం' పేరుతో 100 దేశాల సందర్శనకు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వెలుగులు విరజిమ్ముతూ, తెలుగు సాహిత్య పరిమళాలు వెదజల్లుతూ, విశ్వశాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి రక్షణ, మానవీయ విలువలు వంటి గొప్ప లక్ష్యాలతో చిగురుమళ్ళ శ్రీనివాస్' వందే విశ్వమాతరం' పేరుతో 100 దేశాలలో శాంతి, సద్భావనా యాత్రకు శ్రీకారం చుట్టారు. వీరు 100 శతకాలు రాశారు. నవంబర్ 9 వ తేది ఆఫ్రికా ఖండంలోని బోట్స్ వాన దేశంలో ఈ అపూర్వ యాత్ర ప్రారంభమ వుతుందన్నారు. ఈ కార్యక్రమం తానా అధ్యక్షులు నిరంజన్ శృంగరపు, తానా పూర్వ అధ్యక్షులు, వందే విశ్వమాతరం చైర్మన్ జయశేఖర్ తాళ్ళూరి ఆధ్వర్యంలో నిర్వహించడం అభినంద నీయమన్నారు. 2016 నుంచి శ్రీ పద్మావతి మహిళా విశ్వావిద్యాలయంలోని సంగీత విభాగానికి, అమెరికాలోని తానాతో సత్సంబంధాలు ఉండటం వల్ల విసి ఆచార్య భారతి, రిజిస్ట్రార్ ఆచార్య రజని, ఇంటర్నేషనల్ డీన్ ఆచార్య విజయలక్ష్మి, తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య మధుజ్యోతి, డా. సుభాషిణి, డా. యువశ్రీ కలిసి ఈ కార్యక్రమ గోడపత్రికను విడుదల చేసి శ్రీనివాస్ కి అభినందనలు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదారులు మరియు భవనముల శాఖ

'e' ప్రొక్యూర్మెంట్ షార్ట్ టెండర్ నోటీసు నిట్ నెంబర్.101/ఇఇ(ర.భ.) చిత్తూర్/టి.ఓ/2023-24, తేది: 02.11.2023

చిత్తూరు (ర.భ) డివిజన్ పరిధిలోని ఈ ఒక్క పనికి గాను సుమారు రూ.10,00,000/- అంచనాతో 2023 సంవత్సరమునకు గాను, 'e' ప్రొక్యూర్మెంట్ ఫ్లాట్ ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించడమైనది. టెండరుదారులు తమ టెండర్లను తేదీలు : 06.11.2023 మధ్యాహ్నం 3.00 గంటల నుండి 13.11.2023 మధ్యాహ్నం 3.00 గంటలు 30ని॥లు వరకు దాఖలు చేయవచ్చును. తదుపరి వివరములకు, ఈ కార్యాలయము పని వేళలయందు పొందవచ్చును. మార్పులు, చేర్పులు మరియు రద్దు చేయు అధికారము కార్యనిర్వాహక ఇంజినీరు వారికి కలదు.

సం/- కార్యనిర్వాహక ఇంజినీరు,
(ర.భ.) విభాగము, చిత్తూరు.

IN THE COURT OF THE PRL DISTRICT JUDGE OF CHITTOOR
G.O.P.No.370 of 2023

Between:
1.Minor B.Bilva rep by his mother as natural guardian B.Pushpalatha
2.B.Pushpalatha ....Petitioners
And:
NIL ...Respondents

GENERAL NOTICE

Please take following notice that B.Pushpalatha W/o B.Sambasivaiah, mother and natural guardian of the minor B.Bilva S/o B.Sambasivaiah has applied for permission to sell the petition Schedule properties in favour of third parties for the purpose of providing education and also amenities and also construction of the house to reside the same. If any person having objection for sell the pettition schedule property by the guardian of the minor may appear befort ehte Hon'ble court on **28-11-2023 at 10-30 A.M** and raise their objections.

SCHEDULE

ITEM NO:1: Chittoor District- Palamaner Sub District- Palamaner Municipality- Palamaner Town- Palamaner Revenue Village Accounts- Sy.No.568/2- Gandhi Nagar- House bearing D.No.25-584- situated within following boundries and measurements.
East to West 14 feet or 4.27 meters, North to South 53 feet or 16.15 meters, Total 742 Sq.ft or 82.44 Sq.yards
In this constructed RCC House with appurtenants East: House of Antony,West: House of Varalakshmi, North: Road,South: House of T.V. Suresh Babu.

ITEM NO:2 : Chittoor District- Palamaner Sub District- Palamaner Municipality- Palamaner Town- Palamaner Revenue Village Accounts- Sy.No.568/2- Kakathopu - House bearing D.No.25-217 situated within the following boundaries and measurements.
East to West 47 feet or 14.32 meters, North to South 38 feet or 11,38 meters, Total 1786 Sq.ft or 198.44 Sq.yards
In this constructed RCC House with appurtenants East: House of Nazeer,West: Road,North: Road, South: Road

ITEM NO:3 : Chittoor District- Palamaner Sub District- Palamaner Municipality- Palamaner Town- Palamaner Revenue Village Accounts- Sy.No.568/2- Kakathopu - House bearing D.No.25-233 situated within the following boundaries and measurements.
East to West 29 feet or 8.84 meters, North to South 36 feet or 10.97 meters, Total 1044 Sq.ft or 116 Sq.yards
In this constructed RCC House with appurtenants East:House of K.M.A.Meharunnisa, West: House of Meenakshi,North: Road,South: Road

Sd/-P.DAYASEKAR
Advocate,Chittoor

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE :: PALAMANER
O.S.No. 124 of 2022

BETWEEN:
Canara Bank, ('e' Syndicate Bank), Gangavaram Branch, reptd.by its Branch Manager, Gangavaram. ......Plaintiff
And
1. Smt. V. Kavitha,
2. Smt. V. Vineetha, ...Defendants

NOTICE

To,
1.Smt.V. Kavitha, W/o.V. Hari, R/o. Chalamangalam Village, Peddapanjani Poat and Mandal, Chittoor District.
2. Smt.V. Vineetha, W/o.T. Nagaraja, R/o.# 119, Madanapalle Road, New pet, Palamaner Town, Post and Mandal, Chittoor District.
Whereas the above suit filed by the Palintiff bank against you for recovery of the suit amount of Rs.1,23,833/- with further interest and costs is posted to 05.01.2024 for your notice. If you have any abjection, you can file the same inperson or through your counsel on 05.01.2024 at 10.30AM in the above case before this Hon'ble court, failing which the matter will be decided in your absnce.

Sd/ P. PARAMASIVAPPA,
ADVOCATE FOR PLAINTIFF.